# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 97 | పేజీలు: 4 | వెల: రూ.4/- | శుక్రవారం 5 డిసెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

### హైదరాబాద్ విమానం అహ్మదాబాద్‌కు మళ్లింపు

**హైదరాబాద్, డిసెంబర్ 4 (నమస్తే ఉదయం)**

షార్జా నుండి హైదరాబాద్‌కు వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో విమానాన్ని అత్యవసరంగా అహ్మదాబాద్‌కు మళ్లించారు. ఈ సంఘటన ప్రయాణికులలో, విమానాశ్రయ అధికారులలో కలకలం సృష్టించింది. ఇండిగో విమానానికి సంబంధించిన అధికారులకు ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు అందింది. విమానంలో మానవ ఐఈడీ ఉన్నట్లుగా ఈ మెయిల్ ద్వారా బెదిరించినట్లు తెలిసింది. బెదిరింపు రాగానే అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, విమానాన్ని దాని గమ్యస్థానం హైదరాబాద్‌కు కాకుండా అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు మళ్ళించారు. అహ్మదాబాద్‌లో విమానం ల్యాండ్ అయిన వెంటనే, ప్రయాణికులందరినీ సురక్షితంగా కిందకు దించారు.

# ఆదిలాబాద్‌కు వరాల జల్లు

## ఎయిర్‌పోర్టు నిర్మించి పరిశ్రమలు రప్పిస్తాం



### యూనివర్సిటీ ఏర్పాటుకు తక్షణ హామీ

### రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ఆదిలాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ వెల్లడి

**ఆదిలాబాద్ డిసెంబర్ 4 (నమస్తే ఉదయం)**

ఆదిలాబాద్ జిల్లాకు సిఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు ప్రకటించారు. ఎయిర్ పోర్టు, యూనివర్సిటీ, తుమ్మడిహట్టి ద్వారా నీళ్లు తీసుకొచ్చే బాధ్యత తనలదని ప్రకటించారు. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఏడాదిలోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తామని వ్యాఖ్యానించారు. వరంగల్‌తో పాటు ఆదిలాబాద్‌కు అన్ని రకాల వసతులతో కూడిన ఎయిర్‌పోర్టు ఉండాల్సిందేనని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎయిర్‌పోర్టు వస్తే ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తాయని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎర్రబస్సే కాదని.. ఆదిలాబాద్‌కు

ఎయిర్ బస్సు కూడా తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించారు. ఆదిలాబాద్ అభివృద్ధి బాధ్యత నేనే తీసుకుంటానని చెప్పుకొచ్చారు. ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి,పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపారు. ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోంది. సంక్షేమం%-%అభివృద్ధి రెండుకళ్లుగా భావిస్తూ ముందుకెళ్తున్నాం. రెండేళ్లుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నా. చిన్న వయసులోనే నాకు గొప్ప అవకాశం దక్కడం.. ప్రజల దీవెన, దేవుడి సంకల్పం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాల కతీతంగా కృషి చేస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు విపక్ష ఎమ్మెల్యేలను ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా అనుమతించలేదు. ఎమ్మెల్యేలను కూడా సచివాలయంలోకి రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాన్ని గత పదేళ్లలో చూశాం. ఏ ఆశయంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారో గత పదేళ్లలో అది నెరవేరలేదు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్%-%2047 డాక్యుమెంటరీ రూపొందించాం. పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8, 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం అని అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంద్రవెల్లి స్ఫూర్తిగానే గత ప్రభుత్వంపై నేను పోరాటం ప్రారంభించానని అన్నారు. అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి అమరుల స్థూపం పర్యాటకంగా అభివృద్ధి చేసే దస్త్రంపై సంతకం పెట్టాను. ఆదిలాబాద్‌కు సాగునీరు అందేలా ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టును వైఎస్ఆర్ చేపట్టారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. మూడేళ్లకే కాళేశ్వరం కూలింది. ప్రజల సొమ్ము దోచుకుని అక్రమ సొమ్ము కోసం ఇవాళ ఆ కుటుంబంలో గొడవలు పడుతున్నారు. అంబేడ్కర్ ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్దే నిర్మించి ఆదిలాబాద్‌కు నీరు ఇస్తాం. ఎన్నికల ఉత్సవం పూర్తి కాగానే మరో 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సీఎం హామీ ఇచ్చారు.



## 2047 నాటికి మూడు ట్రిలియన్ల

# ఎకానమీకి ప్లాన్

### క్వాంటంలో...తెలంగాణ గ్లోబల్ లీడర్

### నీతి ఆయోగ్ క్వాంటం సదస్సులో భట్టి, శ్రీధర్ బాబు

**హైదరాబాద్, డిసెంబర్ 4 (నమస్తే ఉదయం)**

రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ ప్రపంచాన్ని శాసిస్తుందని డిప్యూటీ సీఎం విక్రమార్క పేర్కొన్నారు. అయితే, తెలంగాణ 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమీకి చేరుకోవాలని ప్లాన్ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన క్వాంటం పవర్డ్ ఎకానమీ స్ట్రాటజీ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ క్వాంటం టెక్నాలజీ గురించి దేశం చర్చిస్తుంది. దాని ఆవిష్కరణకి తెలంగాణను ఎంచుకున్నందుకు నీతి ఆయోగ్ కి ధన్యవాదాలు చెప్పుకొచ్చారు. డిజిటల్, టాలెంట్ కి హైదరాబాద్ కి కేంద్రంగా మారింది అన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా టెక్నాలజీని ప్రమోట్ చేసే పనిలో ఉన్నారు. నీతి ఆయోగ్ కూడా గ్లోబల్ సమ్మిట్ లో భాగస్వామ్యం కావాలని కోరుతున్నాం. ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ అన్ని రంగాల పెట్టుబడులు ఆహ్వానిస్తున్నాం. యంగ్ ఇండియా స్టార్టప్ కోసం ఫండిరగ్ చేయాలని నిర్ణయించాం. వేయి కోట్ల రూపాయలతో స్టార్టప్ లను ప్రోత్సహిస్తామని భట్టి విక్రమార్క వెల్లడిరచారు. 'క్వాంటం సిటీ'గా హైదరాబాద్ ను తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'క్వాంటం టెక్నాలజీ'లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో దేశంలోనే తొలిసారిగా 'లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీని రూపొందించా మన్నారు. గచ్చిబౌలిలోని 'ఐఐటీ హైదరాబాద్‌లో 'నీతి ఆయోగ్ రోడ్ మ్యాప్ ఫర్ క్వాంటం అండ్ తెలంగాణ క్వాంటం స్ట్రాటజీని గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ఆవిష్కరించారు.



## బీజాపూర్-దంతెవాడ

# భారీ ఎన్‌కౌంటర్

## 18 మంది మృతి

### వివరాలు వెల్లడించిన డీఐజీ కమలోచన్ కశ్యప్

**రాయపూర్, డిసెంబర్ 4 (నమస్తే ఉదయం)**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపుర్-దంతెవాడ సరిహద్దు అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో 9 మంది మహిళలతో సహా మొత్తం 18 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. బీజాపూర్‌లో డీఐజీ కమలోచన్ కశ్యప్, ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్‌తో కలిసి ఎన్‌కౌంటర్ వివరాలను గురువారం వెల్లడించారు. ఎన్‌కౌంటర్ నుంచి ప్రాణాలతో బయటపడిన మావోయిస్టులు త్వరగా లొంగిపోతే మంచిదని, లేకుంటే ప్రాణాలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. కాల్పుల్లో మృతి చెందిన వారిపై రూ.1.3 కోట్ల రివార్డు ఉందని చెప్పారు. మృతుల్లో మావోయిస్టు పీఎల్జీ రెండో బెటాలియన్ కమాండర్ వెల్ల మోడియంతో పాటు కంపెనీ నెంబర్ 2, 7లకు చెందిన కీలక మావోయిస్టులు.. రైను ఓఎం, సన్ను అవలం, నందా మిడియం, లాలు, రాజు పూణెం, రమేష్ కవాసి, లక్ష్మి తాటి, బండి, మద్వి, సుకీ లేఖం, సోమ్డి కుంజం, చందు కుర్సం, మాసే, రీనా మార్కం, సోనీ మద్వి, సంగీత పద్దంగా గుర్తించామన్నారు. మరో ఇద్దరిని గుర్తించాల్సి ఉందని తెలిపారు. బస్తర్ పరిధిలో గత 19 నెలల్లో వివిధ ఎన్‌కౌంటర్లలో 469 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ఐజీ వివరించారు. మావోయిస్టులు లొంగిపోకుంటే భద్రతా దళాలను ఎదురుకోవాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించారు.


ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని, అడవుల్లో ఇతర నక్సల్స్ కోసం గాలింపు కొనసాగుతోందని భద్రతాబలగాలుతెలిపాయి. బస్తర్ డివిజన్‌లోని దంతెవాడను ఆనుకుని ఉన్న గంగాలూరు ప్రాంత అడవుల్లో నక్సల్స్ కోసం భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపడుతున్నాయని బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్‌రాజ్ పాటలింగం తెలిపారు. ఈ సమయంలో ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది. %ణ=+%తో పాటు, స్పెషల్ టాస్క్ ఫోర్స్, %జ్రాఖీ% కోబ్రా కమాండోలు నాయకత్వం వహించగా 12 మంది మావోయిస్టులు మరణించారు.ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అడవి చుట్టూ ఉన్న మొత్తం ప్రాంతాన్ని భద్రతా దళాలు చుట్టుముట్టినట్లుబలగాలుతెలిపాయి. సంఘటనస్థలంలోభారీగాఆయుధాలు స్వాధీనంచేసుకున్నారు. సింగిల్-లోడింగ్ రైఫిల్స్, 303 రైఫిల్స్, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లుభద్రతా బలగాలు వెల్లడించాయి.

## రోశయ్య, బాల సుబ్రహ్మణ్యం విగ్రహాలను

# అడ్డుకోవడం దారుణం

### రోశయ్య వర్ధంతి సభలో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

**హైదరాబాద్, డిసెంబర్ 4 (నమస్తే ఉదయం)**



తెలంగాణ సెంటిమెంట్‌తో భారత రాష్ట్ర సమితి రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి రోశయ్య, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఒక ప్రాంతానికి చెందిన వారు కాదనిమహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నగరంలోని రవీంద్ర భారతిలో ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభలో మహేష్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు. బాలసుబ్రహ్మణ్యం విగ్రహం రవీంద్ర భారతిలో పెడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. సెంటిమెంట్ రగల్చి బీఆర్ఎస్ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. దేవుళ్ల విషయంలో సీఎం ఒక సామెతగా చెప్పారని దాన్ని రాజకీయం చేయడం తగదన్నారు. బీఆర్ఎస్ కోసమే కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని ఆరోపించారు. హిల్ట్ పాలసీ ద్వారా హైదరాబాద్‌లో సామాన్యులకు భూముల ధరలు అందుబాటులో వస్తాయని మహేష్ గౌడ్ వెల్లడిరచారు. కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్ మారుతుందని తెలిపారు. అవినీతికి అలవాటు పడ్డ కేసీఆర్ కుటుంబం, కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా అవినీతి అని ఆరోపణలు చేయడం అలవాటుగా మారిందని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ విమర్శించారు. ÷రీగా.. ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభను రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ దయానంద్, కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్, జగ్గారెడ్డి, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల్ శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి నేతలు నివాళు లర్పించారు. రోశయ్య వర్ధంతి సందర్భంగా వి.హనుమంతరావును రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ సత్కరించింది. అలాగే రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన పేద విద్యార్థులకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ స్కాలర్ షిప్‌లు అందజేశారు.

# రూపాయి పతనం

### విదేశాల నుంచి ఎన్నారైల డబ్బు బదిలీలు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 4 (నమస్తే ఉదయం)**

రూపాయి ధర పడిపోవడంతో గల్ఫ్ నుంచి ఎన్నారైలు స్వదేశానికి భారీగా డబ్బులు పంపిస్తున్నారు. ఒక దిర్హామ్‌తో పోలిస్తే భారత కరెన్సీ విలువ ప్రస్తుతం 24.5 రూపాయలుగా ఉంది. కొన్ని రోజులుగా అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి పతనం కొనసాగుతోన్న నేపథ్యంలో దిర్హామ్‌లను మార్చుకున్నప్పుడు తమకు సాధారణం కంటే ఎక్కువ ఇండియన్ కరెన్సీ లభిస్తుందని యూఏఈలో నివసిస్తోన్న భారతీయులు చెబుతున్నారని ఓ మీడియా కథనం పేర్కొంది. దీంతో అక్కడ పనిచేస్తున్న భారతీయులు తమ దేశంలో ఉన్న కుటుంబాలకు డబ్బులు బదలాయింపు చేస్తున్నారు. ఈ క్రమంలో గల్ఫ్ దేశం యూఏఈ నుంచి నగదు ప్రవాహం భారీగా పెరిగింది.

# కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా ప్రజల విశ్వాసం మీద నిలిచిన పార్టీ

**మత రాజకీయాలతో ఆ విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూస్తున్నది బీజేపీ**

**అన్ని రంగాల్లో బలమైన మార్పులు తీసుకొస్తూ తెలంగాణను 2047 నాటికి దేశంలోనే ముందంజలో నిలపడం మా లక్ష్యం**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**




కూకట్ పల్లి, డిసెంబర్ 4 (నమస్తే ఉదయం): కాంగ్రెస్ పార్టీ దాదాపు 140 ఏళ్లుగా ప్రజల విశ్వాసం మీద నిలిచిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి బీజేపీ అనవసర రాద్ధాంతం చేస్తుందని గాంధీ భవన్ లో పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కరుడుగట్టిన హిందుత్వవాది సీఎం రేవంత్ రెడ్డి, వారు మాట్లాడింది భావజాలం గురించి, మతం గురించి కాదు ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం బీజేపీ చేస్తోంది అని అన్నారు. బీజేపీ వాళ్ళకి ఏందంటే వాళ్ళు రేవంత్ రెడ్డి చెప్పిన దాంట్లో పాజిటివ్ తీసుకోకుండా దాన్ని ముక్కలు చేసి ప్రజల మనసుల్లో చెడు భావాన్ని నింపి రెచ్చగొట్టి మరొకసారి రాజకీయ లబ్ధి పొందుదామని ప్రయత్నం తప్ప వారి ప్రయత్నం ఉదాప్రయాస అని అన్నారు. కొంతమంది మాట్లాడుతున్నారు క్షమాపణ చెప్పాలని, కొంతమంది దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తున్నారు, హిందూత్వ ద్రోహి అంటున్నారు. మీకు తెలివి ఉందా లేక లేదా, మీరు మాట్లాడే మాటలు ఏమైనా అర్థం ఉందా? మీరు అసలు ఏం మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి ఏం మాట్లాడాడు సమాజంలో జరుగుతుంది, సమాజంలో మనం జీవిస్తున్న విధానంలో మాట్లాడాడు. ఇంకా ఆయన ప్రాక్టికల్ గా ఒక ఉదాహరణ చెప్పారు. నేను పీసీసీ అధ్యక్షుడిని అయినప్పుడు అని రేవంత్ రెడ్డి ఉదహరిస్తూ, ఆరోజు నన్ను అందరూ వ్యతిరేకించారు. నేను అందరి ఇళ్లల్లోకి వెళ్లి చేతులు జోడించి సహకరించమని కోరాను. ఈ రోజు అందరూ సహకరించి, మా నాయకులందరూ కాంగ్రెస్ పార్టీ కలిసికట్టుగా సహకరించి ఒక దుర్మార్గ పాలనను అంతమొందించి ఒక ప్రజా పాలనని ఆవిష్కరించింది అని అన్నారు. భారతీయ జనతా పార్టీ చేస్తున్న విధానమే సమాజం మీద విషం కక్కే విధానం. భారతీయ జనతా పార్టీ నాయకులకి, ఆ మాట్లాడే హి సో కాల్డ్ హిందుత్వ వాదులకి, హిందూ మతం మీద, హిందూ ధర్మం మీద గౌరవం లేదు. కాబట్టే రేవంత్ రెడ్డి హిందూ ధర్మాన్ని, జీవన విధానాన్ని ఆయన అనుభవించిన విధానాన్ని కలిపి చెప్తే తట్టుకోలేకపోయారు. మీరు మాట్లాడితే రాముడు కాదు, మేమందరం కూడా రాముడు భక్తులమే. మేమందరం కూడా హిందువులమే. మేమందరం హిందూ జీవన విధానంలో జీవిస్తున్న వ్యక్తులమే. ఈ రోజు న్యాయ వ్యవస్థ నుంచి మొదలుకొని అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నం చేసి, అన్ని వ్యవస్థలు స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారు. దానికి సమాధానం చెప్పండి. తెలంగాణకి నిధులు ఏమి ఇచ్చారు, దానికి సమాధానం చెప్పండి. కిషన్ రెడ్డి, బండి సంజయ్, రామచందర్ రావు మీరు ఈ ప్రశ్నలకి సమాధానం చెప్పండి. మీ భాగస్వామ్యం ఏమిటి తెలంగాణ అభివృద్ధిలో అది చెప్పండి. అంతేగాని అవాకులు, చవాకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలకి పెడర్థాల తీసి, ప్రజలు తప్పుదోవ పడొద్దు అని తెలియజేస్తూ, మరొక్కసారి బీజేపీ నాయకుల్ని మీ జీవితం మొత్తం, బతుకంతా మతాన్ని రాజకీయాలకు అడ్డుపెట్టుకొని బతికే బతుకే తప్ప ఆ మతంలో ఉన్న సామరస్యాన్ని, ఆ మతంలో ఉన్న భిన్నత్వాన్ని, ఆ మతంలో ఉన్న ఏకత్వాన్ని మనకి ఇంతమంది దేవుళ్ళను ఇచ్చింది. మేము హిందూ దేశంలో బతుకుతున్నాం, భారతదేశంలో బతుకుతున్నాం, భారతదేశం గొప్పతనం భిన్నత్వంలో ఏకత్వం, మేము అదే జీవన విధానంలో ఉన్నాం కాబట్టి మేము ఏ మతాన్ని కించపరచము, అదే విధంగా మా మతంలో మేము బతుకుతాం, పక్క మతాన్ని గౌరవిస్తాం అని తెలియజేస్తూ, బీజేపీ నాయకులకి మరొక్కసారి హెచ్చరిక చేస్తూ, ఇలాంటి అవాకులు చెవాకులు తప్పుదోవ పట్టించే మార్గాన్ని బంద్ చేయమని తెలియజేస్తున్నాం. మా ముఖ్యమంత్రి ఈ రోజు రెండు సంవత్సరాలు కంప్లీట్ అయిన సందర్భంగా ఫ్యూచర్ సిటీ ఈ దేశానికి, ప్రపంచానికే హైదరాబాద్ ఆదర్శంగా ఉండాలని ఒక ప్రణాళిక ప్రకారం 2047 రైజ్ ఇన్ తెలంగాణ అవిష్కరించబోతున్నారు. తెలంగాణ ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధికి బాటలు వేయబోతున్నారు. కోర్ సిటీగా, అర్బన్ సిటీగా, రూరల్ సిటీగా తెలంగాణను విభజించి, ప్రతి తెలంగాణలో ఉన్న ప్రతి పౌరుడికి భవిష్యత్తు ఆశజనకంగా, భవిష్యత్తు సుందరంగా, భవిష్యత్తులో ప్రశాంతంగా తెలంగాణలో బతకగలుగుతామని ప్రపంచ దేశాలకి, అనేక రాష్ట్రాలకి ఆదర్శంగా ఉండాలని ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తూ చేస్తుంటే, ఆయన మాట్లాడిన మంచి మాటల్ని, ఆయన మాట్లాడిన హితబోధని, ఆయన అనుసరించుకున్న జీవితాన్ని మీరు తప్పుగా చిత్రీకరించి ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు అని అన్నారు.

## కష్టకాలంలో కూడా కాంగ్రెస్ పార్టీని వీడ లేదు

**నామినేటెడ్ పదవుల్లో నాకు స్థానం కల్పించాలి...చిరుమర్తి రాజు**



కూకట్ పల్లి, డిసెంబర్ 4 (నమస్తే ఉదయం) కాంగ్రెస్ పార్టీనీ నమ్ముకొని 2009 నుండి పార్టీలో కొనసాగుతున్నానని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయ కులు చిరుమర్తి రాజు అన్నారు. గురువారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు (టీపీసీసీ) ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ని చిరు మూర్తి రాజు ఆయన నివా సంలో మార్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అన్ని కార్య క్రమాల్లో చురుకుగా పాల్గొన్నానని, ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన, బెదిరింపులు వచ్చిన భయపడలేదని, నా శ్రమణి గుర్తించి నాకు నామినేటెడ్ పదివి ఇవ్వాలని కోరారు.

## భూగర్భ డ్రైనేజీ పనులకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు:కెపిహెచ్ పి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు




కూకట్ పల్లి, డిసెంబర్ 4 (నమస్తే ఉదయం) భూగర్భ డ్రైనేజీ పనులకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నామని కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు.గురువారం కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ గతంలో 6 వ ఫేస్ వాసులుకు, జేఎన్టీయూ కి మధ్యన ఉన్న డ్రైనేజ్ సమస్యను గురువారం స్థానిక ప్రజలు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆ ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు సమస్య పరిష్కరించాల్సిందిగా సూచించారు. ఈ నేపద్యం లో ఇప్పటకి డ్రైనేజ్ సమస్య కొంతమేర పూర్తి కాగా, మిగిలిన పెండింగ్లో ఉన్న పనులు కూడా వెంటనే పూర్తి చేయాలని అవసరమైన నిధులు కేటాయించి త్వరిత గతిన ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని రిజిస్టర్ వెంకటేశ్వరరావు ని కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం అంబేద్కర్ పార్కులో కూడా డ్రైనేజీ సమస్య ఇబ్బంది కలుగుతున్న దృష్ట్యా అక్కడ కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా పరిష్క రించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏఈ శ్రీనివాస్‌కు సూచించారు. అనంతరం పివి నరసింహారావు పార్కు లో చిల్డ్రన్స్ ప్లే ఎక్విప్మెంట్ పనులు జరుగుతున్న తీరును పరిశీలించి, పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు శ్రీరామ్, ప్రసాద్, జగదీష్, సోమేష్, కృష్ణంరాజు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయం

**నిబద్ధత, సౌమ్యత, ప్రజాసేవలో చెరగని ముద్ర వేసిన అజాతశత్రువు మాజీ ముఖ్యమంత్రి రోశయ్య:టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం**

కూకట్ పల్లి, డిసెంబర్ 4 (నమస్తే ఉదయం) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా గాంధీ భవన్ లో రోశయ్య చిత్రపటానికి టీపీసీసీ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పీసీసీ ఉపాధ్యక్షులు టి. కుమార్ రావు, తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదితరులు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సాధారణ జీవనం, ఉన్నత ఆచరణతో రాష్ట్ర రాజకీయాలకు నాణ్యత తీసుకువచ్చిన రోశయ్య ఆర్థిక క్రమశిక్షణ, ప్రజాహిత నిర్ణయాలు, నైతిక పాలనకు ప్రతీక. ఆయన నాయకత్వం, ప్రజల పట్ల ఉన్న ప్రేమ, పార్టీ పట్ల చూపిన అంకితభావం ఈ తరానికి కూడా మార్గదర్శకమే. ఈ రోజు ఆయనను స్మరించుకుంటూ, ప్రజాసేవ, బాధ్యతాయుత పాలన, నైతిక రాజకీయాలు అనే ఆయన చూపిన మార్గంలో కట్టుబడి ముందుకు సాగుతున్నాం అని అన్నారు.



## నాగారం ప్రజలకు హార్దిక శుభాకాంక్షలు: సాయినాథ్ గౌడ్



నాగారం మున్సిపల్ మాజీ వార్డు సభ్యులు చిన్నంరాజు సాయినాథ్ గౌడ్.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( నాగారం మున్సిపల్ ) డిసెంబర్ 04 (నమస్తే ఉదయం): నాగారం మున్సిపల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు చిన్నంరాజు సాయినాథ్ గౌడ్ నాగారం మున్సిపల్ ప్రజలకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఉదయం ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ నాగారం గ్రామపంచాయతీ నుంచి మున్సిపల్ గా మారిందన్నారు. మారిన ఐదు సంవత్సరాల లోనే మహానగరంలో విలీనం చేయడం అభి నందనీయం అన్నారు. మన నాగారం మహానగరంలో కలపడం ఆనందంగా ఉందన్నారు. నాగారం అభివృద్ధికి పార్టీలకతీతంగా కృషిచేసిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిరంతరం పరిసరాల పరిశుభ్రత చక్కబెట్టిన గ్రామపంచాయతీ, మున్సిపల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. నాగారం మున్సిపాలిటీని గ్రేటర్ హైదరాబాదులో విలీనం కాబోతున్నందున నాగారం ప్రజలకు శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

కూకట్ పల్లి, డిసెంబర్ 4 (నమస్తే ఉదయం)శేరిలింగంపల్లి నియోజకవర్గం, మియాపూర్ దీప్తిశ్రీ నగర్ లో గురువారం అయ్యప్ప స్వామి భక్తుడు ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్వామివారికి జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా స్వాములకు, భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, ఉదయ్ కిరణ్, వాసు, తదితరులు పాల్గొన్నారు.



## మొదటి దశ పోలింగ్‌కి కావాలిసిన బ్యాలట్ పత్రాల పంపిణి

**పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరగాలి:జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 04(నమస్తే ఉదయం): రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధన లకు అనుగుణంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో సజావుగా జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం..జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆధ్వర్యంలో మొదటి దశ




పోలింగ్ పత్రాలను అందచేస్తున్న జిల్లా కలెక్టర్

పోలింగ్ కి కావాలిసిన బ్యాలట్ పత్రాలను సంబంధిత ఎంపీడీఓ లకి అందజేశారు.స్ట్రాంగ్ రూమ్ లో జరిగిన ఈ ప్రక్రియని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి దశ లో చిల్పూర్, స్టేషన్ ఘనపూర్, రఘునాథపల్లి, జాఫర్గడ్, లింగాల ఘనపూర్ మండలాల్లో 110 గ్రామపంచాయతీలో 1024 వార్డు లకు జరగనున్న ఎన్నికలకు అవసరమయ్యే బ్యాలెట్ పత్రాలను, స్టేషనరి సామాను ను సంబంధిత ఎంపీడీవోలకు అందించామన్నారు.ఎంపిడిఓ లు తమ మండల పరిధిలో. ఎన్నికలు జరగ బోయే గ్రామపంచాయితీ వారిగా పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య కు ఫారం %×శ% ఆధారంగా ఆర్ఓకు ఓటరు జాబితాలోని ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా కేటాయించాలని సూచించారు.ఆర్ఓ - 2 ఆధ్వర్యం లో పోలింగ్ సిబ్బంది కి ఫారం 14 దరఖాస్తు చేసుకున్న వాళ్లు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం అందుబాటులో ఉంటుందని....మొదట విడత ఎన్నికలు జరిగే 5 మండలాల ఎంపిడిఓ కార్యాలయం యందు ఈ నెల 9న వినియోగించుకోవచ్చని తెలిపారు. ఆ మండలా లలో ఓటరు గా నమోదు అయిన వారు తమ ఎన్నికల నియామకం పత్రం ,ఓటరు గుర్తింపు కార్డు లేదా ఏదైనా గుర్తింపు కార్డు జిరాక్స్ ను ఫారం 14 కు జత చేసి సంబంధిత ఎన్నికల అధికారి అందచేయాలన్నారు.

## కడవెండి బిఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా భాషిపాక రాములు

**తన మొదటి సెట్ నామినేషన్ దాఖలు**

**నేడు అట్టహాసంగా నామినేషన్ కార్యక్రమం**



నామినేషన్ వేస్తున్న భాషిపాక రాములు

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 04(నమస్తే ఉదయం): జిల్లా లోని దేవరుప్పుల నండలం, కడవెండి గ్రామ బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గా భాషిపాక రాములు గురువారం తన మొదటి సెట్టు నామినేషన్ ను నామినేషన్ కేంద్రం సీతారాం పురంలో వేశారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ పార్టీ కడవెండి గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్, మండల అధికార ప్రతి నిధి సుడిగెల హనుమంతు, మాజీ సర్పంచ్ పడమటింటి కొమురయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సూలుగురి మహేష్ భాషిపాక ఉప్పలయ్య, మునిగల లక్ష్మినారాయణ, ఉడుత రాజ్ కుమార్, పడమటింటి బాల్ నర్సయ్య, శాడా మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 8వ తేదీ వరకు ఓటు చోరీపై సంతకాల సేకరణ చేపట్టాలి : వజ్రేష్ యాదవ్

బోడుప్పల్ లో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశం పాల్గొన్న నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( బోడుప్పల్ మున్సిపాలిటీ ) డిసెంబర్ 04 (నమస్తే ఉదయం): మేడ్చల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ కమిటీలు కీలకపాత్ర పోషించి ఓటు చోరిపై ఉద్యమం ఉధృతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో భాగంగా బోడుప్పల్ లో తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుల విభజన అనంతరం పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నాయకుడు రాహుల్ గాంధీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఓటు చోరి కార్యక్రమాన్ని మేడ్చల్ నియోజకవర్గంలో ఉధృత చేయాలని అన్నారు. ఈ మేరకు మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాలు, కార్పొరేషన్, మున్సిపల్ కమిటి అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించామన్నారు. డిసెంబరు 8 నాటికి ప్రతి మండలంలో ఓటు చోరిపై 10 వేలకు తగ్గకుండా సంతకాల సేకరణ చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. అర్హులను ఎంపిక చేసే బాధ్యత ఇందిరమ్మ కమిటీని బాధ్యత వహించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారుల ఎంపిక ఇందిరమ్మ వార్డ్ కమిటిలదే అని వజ్రెష్ యాదవ్ చెప్పారు. ఇందిరమ్మ కమిటీలు ప్రతి వార్డ్ లో పర్యటించి అర్హులైన వారిని ఎంపిక చేయాలన్నారు. గ్రేటర్ లో విలీనమై స్థానిక సంస్థల వార్డ్ ల విభజన ప్రక్రియ జనవరిలో పూర్తి అవుతుందని అన్నారు. దానికి అనుగుణంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అయా వార్డ్ లలో పార్టీ బలోపేతం కోసం పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి, ఏ బ్లాక్, బీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, వేణుగోపాల్ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, పీరజాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ తుంగతుర్తి రవి, ఘట్కేసర్ మాజీ అధ్యక్షులు కర్ర రాజేష్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, దమ్మైగూడ మున్సిపల్ అధ్యక్షులు రామారావు, నాగారం మున్సిపల్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులు సింగి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాలు యాదవ్, కీసర మండల్ మాజీ అధ్యక్షులు కృష్ణ యాదవ్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, అలియాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తుంకి రమేష్, ఎల్లంపేట మున్సిపాలిటీ అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి, షామీర్పేట్ మండల్ మాజీ అధ్యక్షులు వైస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్దకల్ తిమ్మప్ప స్వామి జాతరకు బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ


జాతరలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్ పి శ్రీనివాసరావు


స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 3(నమస్తే ఉదయం) ఆదిశిల క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన మల్దకల్ (పూర్వంలో మొదల్‌కల్‌గా పిలువబడేది)లో జరగనున్న శ్రీ శ్రీ శ్రీ స్వయంభు లక్ష్మీ వేంకటేశ్వర స్వామి (తిమ్మప్ప స్వామి) జాతర సందర్భంలో భక్తుల రద్దీ భారీగా ఉంటుందని అంచనా నేపథ్యంలో, జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు స్వయంగా జాతర స్థలాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఎక్కడా ఎలాంటి అయోమయం లేకుండా భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా పటిష్టమైన బందోబస్తు అమలు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు.పార్కింగ్ ఏర్పాటు విషయంలో అయిజ వైపు నుంచి వచ్చే వాహనాలకు కేజీవీబీ పాఠశాల పక్కన, గద్వాల్ వైపు నుంచి వచ్చే వాహనాలకు పీహెచ్‌సీ సెంటర్ వద్ద, ఎలుకూరు వైపు నుండి వచ్చే వాహనాలకు ట్రినిటీ స్కూల్ వద్ద, మద్దెలబండ నుంచి వచ్చే వాహనాలకు మల్లకల్ ఎంట్రెన్స్ వద్ద ు మొత్తం నాలుగు దిశల్లో నాలుగు పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వివరించారు.

దేవాలయానికి వెళ్లే మార్గాలు, క్యూ లైన్ బారికేడ్లు, ఎంట్రీ%-%ఎగ్జిట్ ద్వారాలు, ప్రముఖుల ప్రవేశ మార్గాలు వంటి అంశాల్లో సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు ఇచ్చారు. ఇంకా బలోపేతం చేయాల్సిన అవసరమైన ఏర్పాట్లపై ఆదేశాలు జారీ చేశారు.ఐదు రోజుల పాటు రెండు షిఫ్టులుగా భారీ బందోబస్తు మోహరించిన నేపథ్యంలో ప్రతి పోలీసు సిబ్బంది తాము కేటాయించిన ప్రదేశాల్లో పూర్తిగా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. భక్తుల రద్దీ అత్యధికంగా ఉండే రథోత్సవం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే, ఆకతాయిలను అణచి వేసేందుకు షీ టీమ్‌లను మఫ్టీలో ఫుట్ పెట్రోలింగ్‌లో ఉ ంచాలని, అలాగే పిక్ ప్యాకెటర్లు వంటి నేరస్తుల పట్ల సీసీఎస్ టీమ్‌లు కూడా మఫ్టీలో అలర్ట్‌గా మోహరించాల్సిందిగా సూచించారు.భక్తులకు తాగునీరు, దారి చూపే సూచికలు, అత్యవసర సేవలు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉ ండేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ ఆదేశించారు. "ప్రతి భక్తుడు ప్రశాంతంగా, భద్రతతో స్వామి వారిని దర్శించుకోవడానికి సమగ్ర ప్రణాళికతో కట్టుదిట్టమైన బందోబస్తు అమలు చేస్తున్నాము" అని తెలిపారు. అనంతరం స్వామి వారిని జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో గద్వాల్ డీఎస్పీ వై. మొగిలయ్య, గద్వాల్ సీఐ టంగుటూరి శ్రీను, శాంతినగర్ సీఐ టాటా బాబు, మల్దకల్ ఎస్సై నందికర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ ఆర్టీసీ కార్గో తూకాల్లో మోసాలు..

### నిర్వాహకుని దురుసు ప్రవర్తన..

### సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలి

### ఈ సంఘటనపై ఆర్టిసి డిఎం కు పిర్యాదు


ఆర్టిసి కార్గో సెంటర్లో అధికంగా వచ్చిన తూకం

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 04 (నమస్తే ఉదయం) : ప్రజలు అత్యధిక నమ్మకంతో ఆర్టీసీ కార్గో సేవలను నమ్ముతూ తమ వస్తువులను కొరియర్లో రవాణా చేస్తున్నారు. సహజంగా నిర్వహించే సర్వీస్ కు భిన్నంగా జనగామ జిల్లా కేంద్రం లోని ఆర్టీసీ కార్గో లాజిస్టిక్స్ తూకంలో భారీ ఎత్తున తేడాను చూపిస్తూ ప్రజలను మోసం చేస్తూ అధికంగా డబ్బులు దండుకుంటున్న సంఘటన చోటు చేసుకుంది. గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని ఆర్టిసి కార్గోలో ఒక వినియోగదారుడు తన కంపెనీకి సంబంధించిన వ్యవసాయ పురుగు మందులను జనగామ నుండి నర్సంపేటకు ఐదు సీలు డబ్బాలను కొరియర్ చేయడానికి ఒక్కొక్క డబ్బాలో 10 లీటర్ల చొప్పున ఉన్న లిక్విడ్ను తీసుకెళ్లాడు. ఆ డబ్బాలు మొత్తం 50 లీటర్లు తూకం ఉండగా దీని మొత్తం బరువును ఆర్టీసీ కార్గో సెంటర్లో 70 కేజీలుగా చూపించి 700 రూపాయల బిల్లును తీసుకున్నారు. వినియోధారుడికి తూకంలో మోసం జరిగినట్టు గ్రహించి ఒక బాక్స్ ను బయట కిరాణా షాపులో తూకం వేయగా 11 కేజీల 495 గ్రాముల బరువు వచ్చింది. ఈ లెక్కన ఐదు బాక్సుల మొత్తం బరువు 57 కేజీల 475 గ్రాములు మాత్రమే అవుతుంది. దాదాపు 13 కేజీల వరకు అధికంగా వినియోగదారుని నుండి ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేశాడని వినియోగ దారుడు వాపోయాడు. ఇదేమి మోసమని వినియోదారుడు కార్గో సెంటర్ నిర్వాహకున్ని ప్రశ్నిస్తే నీ దిక్కున్న చోట చెప్పుకో అని వినియోగదారున్ని భయ భ్రాంతులకు గురి చేశాడు. ఈ సంఘటనపై బాధితుడు జనగామ ఆర్టిసి డిపో మేనేజర్ కు పిర్యాదు చేసినట్లు తెలిసింది. తూనికల, కొలతల శాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం వల్లనే ఇలాంటి సంఘటనలు తలెత్తున్నాయని బాధితుడు ఆందోళన వ్యక్తం చేశాడు.

## గ్రామాభివృద్ధి నా కర్తవ్యం

### నర్మెట్ట సర్పంచ్ అభ్యర్థి గోపాగోని శ్రీధర్ గౌడ్




జనగామ జిల్లా ప్రతినిధి, (నర్మెట్ట), డిసెంబర్ 04(నమస్తే ఉదయం): గ్రామాభివృద్ధి నా కర్తవ్యమని నర్మెట్ట గ్రామపంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా గోపాగోని శ్రీధర్ గౌడ్ అన్నారు. గురువారం నర్మెట్టలో ఆయన మాట్లాడుతూ నర్మెట్ట గ్రామ సర్పంచ్ గా అత్యధిక ఓట్లు వేసి గెలుపించగలరని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, అదర్శ గ్రామంగా జిల్లాలో మొదటిగా ఉండేట్లు చూస్తానని అన్నారు. వృద్ధుల కోసం, యువతకోసం, మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తానన్నారు.



ఈసి వీసీ లో పాల్గొన్న కలెక్టర్, జిల్లా యంత్రాంగం

## నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహణ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని

### పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 04(నమస్తే ఉదయం): జిల్లాలలో పంచాయతీ ఎన్నికలను నిబంధన ప్రకారం నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.

పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉపసర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలలో ఉప సర్పంచ్ నియామకం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. ఏకగ్రీవంగా ఎంపికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు ఫారం 10 ప్రకారం ఫలితాల ప్రకటన చేపట్టాలని అన్నారు.నామినేషన్ల ప్రక్రియ ముగిసిన తర్వాత సంబంధిత గ్రామాలలో స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారుల నియామకం పూర్తి చేయాలని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకున్నందున సంబంధిత రిపోర్టులు టి- పోల్ నందు పెండింగ్ లేకుండా నమోదు చేయాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి వచ్చిన నామినేషన్ లలో వాలీడ్ నామినేషన్ వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, ప్రతి మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలెటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ నిబంధనల ప్రకారం ముద్రించాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఎటువంటి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరుగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ వీసీ లో అబ్జర్వర్ రవి కిరణ్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు తగ్గట్టుగా జరుగుతున్నాయనిఅన్నారు.మొదటి దశ ఎన్నికల కోసం సంబంధిత ఎంపీడీఓ లకు బ్యాలట్ పత్రాల పంపిణి, ర్యాండమైజేషన్, తదితర ప్రక్రియలన్ని సజావుగా పూర్తి అయ్యాయన్నారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ...జిల్లా లో 10 సర్పంచ్ స్థానాలు, 228 వార్డ్ స్థానాలు ఏకగ్రీవం కాగా..7 గ్రామ పంచాయతీ లలో సర్పంచ్, వార్డ్ సభ్యుల స్థానాలు మొత్తం ఏకగ్రీవం అయ్యాయని తెలిపారు.ఎన్నికల కి సంబందించిన అన్ని ఏర్పాట్లు సాఫిగా జరుగుతున్నాయని తెలిపారు.అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో రివ్యూ చేస్తూ మొదటి దశ పోలింగ్ జరగనున్న మండలాలకు సంబందించిన స్పెషల్ అధికారులు బ్యాలెట్ పత్రాల వెరిఫికేషన్, ఆర్‌ఓ. ల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేయాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీఓ లతో సమన్వయము చేసుకుంటూ,పోలింగ్ సజావుగా సాగేలా బాధ్యత వహించాలన్నారు.


ప్రచారంలో భాగం

## పల్లెలో పంచాయతీ ఎన్నికల వేడి

### గుర్తుల కేటాయింపుతో ఊపందుకున్న ప్రచారాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 4(నమస్తే ఉదయం) ఈనెల 11న మొదటి విడుత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గద్వాల, ధరూర్, కేటిదొడ్డి,గట్టు మండలాలో జరిగే పల్లెలో రాజకీయ 'పంచా యతీ' వేడెక్కింది. గ్రామపంచాయతీలో బరిలో ఉన్న అభ్యర్థులకు గుర్తులు కేటాయించడంతో అభ్యర్థులు తమ గుర్తుకే ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం మొదలుపెట్టారు. సర్పంచ్‌గా ఎలాగైనా గెలవాలనే ఉద్దేశంతో కులసంఘాలను, యువజన సంఘాలను కలుపుకొని ముందుకెళ్తున్నారు. పలు కులసంఘాలకు ఇది చే స్తాం.. అది చేస్తామంటూ తాయిలాలు ఇస్తూ వారి ని కలుపుకొని వెళ్తున్నారు. ఈనెల 11న జరిగే ఎన్నికల్లో భారీ పోలింగ్ జరిగేలా ప్రణాళికలు వేస్తున్నా రు. ఉద్యోగరీత్య ఇతర గ్రామాల్లో ఉంటున్న తమ బంధువులు, అనుచరులను గ్రామాలకు రప్పించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు.

### తెల్లారే ఇండ్ల వద్దకు...

పల్లేలో జనం ఉదయం 9 గంటలు దాటిందంటే ఇళ్ల వద్ద కనిపించరు. ఉదయం సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఉదయం 7 గంటల నుంచే ప్రచారం మొదలుపెట్టారు. అక్కా, బావ, మామ, చెల్లె.. అంటూ వరుసలు కలిపి ముందుకెళు న్నారు. ఈసారి ఎలైగానా తమకే ఓటు వేసి గెలిపించాలని వేడుకుంటున్నారు.

### మొదలైన దావతులు..

గ్రామపంచాయతీ ఎన్నికలతో రాజకీయాలు వేడె క్కాయి. ఆయా వర్గాల ప్రజల మద్దతు కూడగట్టేందుకు బరిలో ఉన్న అభ్యర్థులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. కుల సంఘాల వారీగా, యువకులను ఆకర్షించేందుకు ప్రత్యేక దావతులను మొదలుపెట్టారు. బరిలో ఉన్న అభ్యర్థులు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈసారి తమకే ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. గ్రామ అభి వృద్ధి, సంక్షేమానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పనులు చేస్తానంటూ వాగ్దానాలు గుప్పిస్తున్నారు. ఓటర్లను ఆకటుకునేందుకు అభ్యర్థులు నానా తంటాలు పడుతున్నారు.

## పరిశ్రమలో వాచ్మెన్‌గా పనిచేస్తున్న బీహార్ వాసీ కుటుంబానికి అండగా నిలచిన ఏఐటీయుసీ నాయకులు జైపాల్ రెడ్డి

బుద్వేల్, డిసెంబరు 4 (నమస్తే ఉదయం) : బ్రతుకు దెరువు కోసం రాష్ట్ర సరిహద్దులు దాటి నగరానికి వచ్చి కాటేదాన్ లోని ఓ పరిశ్రమలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న బీహార్ వాసీ మరణించగా, ఆయన కుటుంబ సభ్యులకు రూ. 320లక్షల చెక్కును ఇప్పించడంతో పాటు మృ తదేహాన్ని వారి స్వగ్రామానికి పంపించే ఏర్పాట్లు చేశారు ఏఐటీయుసీ నాయకుడు వనంపల్లి జై పాల్రెడ్డి. వివరాలు ఈ విదంగా ఉ న్నాయి....బీహార్ రాష్ట్రం దవాయి రోతస్ ప్రాంతానికి చెందిన శివధాని యాదవ్ (58) బ్రతుకు దెరువు కోసం హైదరాబాద్ నగరానికి వచ్చి కాటేదాన్ వెం కటేశ్వర కాలనీలో నివాసం ఉంటున్నాడు. అతను దీలీప్ కుమార్ అనే సెక్యూరిటీ ఏజెన్సీ ద్వారా కాటేదాన్ లోని సత్యదుర్గా కంపెనీలో వాచ్మెన్ గా పనిచేస్తున్నాడు. విధి నిర్మాహణ లో ఉం డగా గురువారం శివధాని యాదవ్ మరణించాడు. సమాచారం తెలుసుకున్న ఏఐటీయుసీ నాయకులు వనుపల్లి జైపాల్ రెడ్డి కంపెనీ యాజమాన్యం తో మాట్లాడి మృతుని కుటుంబ సభ్యులకు రూ.320లక్షల చెక్కును ఇప్పించారు. మృతదేహాన్ని వారి స్వగ్రామానికి తీసుకువెళ్లే ఖర్చులన్ని దిలీప్ కుమార్ సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వాహకులు భరించాలని సూచించారు. ఈ సం దర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, కాటేదాన్ లో అనేక అనుమతి లేని పరిశ్రమలు ఉన్నాయని వాటిపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆకతాయిలపై పోలీసులు చర్యలు తీసుకోవాలి


పీడీపీ రోడ్డులో ఆకతాయిల కొంటె చేష్టలు

బుద్వేల్, డిసెంబరు 4 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ పీడీపీ చౌరస్తా నుంచి మెహిదీపట్నం వెళ్లే దారిలో కొందరు యువకులు నెంబర్ ప్లేట్లు లేని బైక్లపై, నోరు లేని మూగ జీవాలను హింసిస్తు గుర్రంతో రోడ్డుపై గురువారం నానా హంగామా చేశారు. రెండు ద్విచక్ర వాహనాలపై ఆరు మంది యువకులు, గుర్రం పై కూర్చున్న మరో యువకుడు రోడ్డు పైన వెళుతున్న వాహనదాలకు ఇబ్బందులు కలుగచేశారు. రాజేంద్రనగర్ పోలీసులు ఈ ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకోవాలని వాహన దారులు కోరుతున్నారు.

## మహా కిసాన్ మేళాలో రైతులను ఆకట్టుకున్న ఐఐఆర్ఆర్ వరి రకాల స్టాల్‌లు



చేగూరు లోని కన్హా శాంతి వనంలో జరిగిన వ్యవసాయ సదస్సులో ఏర్పాటు చేసిన స్టాల్ లను తిలకిస్తున్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జీ చిన్నా రెడ్డి, శాస్త్రవేత్తలు

బుద్వేల్, డిసెంబరు 4 (నమస్తే ఉదయం) రంగారెడ్డి జిల్లా చేగూరు గ్రామంలో గల కన్హా శాంతి వనం లో గురువారం భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) కు చెందిన వివిధ పరిశోధన సంస్థల ఆధ్వర్యంలో మహా కిసాన్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేళా లో వరి రకాలపై రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్) ఏర్పాటు చేసిన స్టాల్ రైతులను ఎంతగానో ఆకట్టుకుంది. కిసాన్ మేళాలో పాల్గొన్న వం దలాది మంది రైతులు వరి వండగాల గురించి అడిగి తెలుసుకున్నారు. మట్టి పరీక్షలు ఏ విదం గా చేయవచ్చని అడిగి తెలుసుకున్నారు. ఐఐఆర్ఆర్ ఏర్పాటు చేసిన స్టాళ్లను రాష్ట్ర ప్రణాళిక సం ఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా జాతీయ వరి పరిశోధన సంస్థ లో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తలు డాక్టర్ కళ్యాణి కులకర్ణి, డాక్టర్ సతీష్ చౌహాన్, డాక్టర్ జేసుదాస్. డాక్టర్ పాపారావు, డాక్టర్ బ్రజేంద్ర, డాక్టర్ జాగృతి రోహిత్, డాక్టర్ అబ్దుల్ ఫియాజ్ లు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా మల్దకల్ తిమ్మప్ప స్వామి రథోత్సవం

### మల్దకల్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి పురవీధుల ద్వారా రథం లాగిన భక్తులు



గద్వాల ప్రతినిధి, డిసెంబర్ 4(నమస్తే ఉదయం): తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన మల్దకల్ ఆదిశిలాక్షేత్రం బ్రహ్మోత్స వాలు వైభవం గా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలలో భాగం గా మార్గశిరమాసంలో వచ్చే పౌర్ణమికి స్వామివారి రథోత్సవం కనుల పండువగా నిర్వహించారు. మల్ద కల్ మండలం కేంద్రంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి రథోత్సవాన్ని తిలకించ డానికి మల్దకల్ ఆదిశిలాక్షేత్రానికి భక్తులు పోటె త్తారు. శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి రథోత్సవం కన్నుల పం డువగా సాగింది. మామిడి తోరణాలు, విద్యుత్ దీపా లతో ప్రత్యేకంగా అలంకరించిన రథంలో శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీనివాసుడు పురవీధులలో ఊరేగించారు. అంతకుముందు ఆలయ ధర్మకర్త ప్రహ్లాద్ రావు, ఆలయ ఈఓ సత్యచంద్రారెడ్డి ఆధ్వ ర్యంలో రథోత్సవ కార్యక్రమంలో భాగంగా ఉత్సవ విగ్రహాలను ఉరేగింపు తీసుకవచ్చి రథోత్సవంపై ఉ ంచి ఆనవాయితీ ప్రకారం ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం రథోత్సవం అర్ధ రాత్రి ప్రారం భమైన రథోత్సవం దేవాలయం నుంచి దశిమికట్ట వరకు వైభవంగా కొనసాగింది.

తెల్లవారుజామున రథం తిరిగి యాదాస్థానానికి చేరుకున్నది. ఈ రథో త్సవ కార్యక్రమాని తిలకించడానికి ఉమ్మడి పాల మూరు జిల్లాల నుండే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని, దాసంగాలు సమర్పించి రథోత్సవాన్ని తిలకించారు. జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు గద్వాల డీఎస్పీ వై.మొగులయ్య, గద్వాల సీఐ టంగుటూరి శ్రీను ఆధ్వర్యంలో పోలీసులు బందో బస్తును పర్యవేక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.



# పారిశ్రామికవాడల భూములను విక్రయిస్తే సహించేది లేదు: మాజీ మంత్రి, ఎమ్మెల్యే


కార్మికులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి


కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక బీఆర్ఎస్ నాయకులు

రాజేంద్రనగర్,డిసెంబర్04(నమస్తే ఉదయం): కాంగ్రెస్ పాలకులు పారిశ్రామికవాడలను నిర్వీర్యం చేసి కార్మికులను రోడ్డుపై పడేసే ప్రయత్నం చేస్తున్నారని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ పారిశ్రామికవాడలో కోట్లాది రూపాయల విలువైన భూములను దోచుకునే కుట్రకు తెరలేపారని ఆరోపించారు. గురువారం రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,మాజీ శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్,మాజీ గ్రంథాలయ చైర్మన్ వెంకటరమణా రెడ్డి,మైలార్ దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,లు స్థానికంగా పర్యటించారు.గులాబీ సైనికులతో కలిసి పర్యటించి నిజ నిర్ధారణ చేశారు.బిఆర్ఎస్ పోరు బాటగా పారిశ్రామిక వాడలను సందర్శించి కార్మికులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...హిల్ట్ చట్టంతో వేలాదిమంది కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని,పారిశ్రామిక భూములను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందన్నారు.రిజిస్ట్రేషన్ ఫీజును 30 శాతం చెల్లిస్తే క్రమబద్ధీకరిస్తామనడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.హైదరాబాద్ లో ఉన్న 22 పారిశ్రామికవాడలలో ఉన్న సుమారు 9 వేల ఎకరాల భూముల మార్పుకు తెచ్చిన 27 జీవోను వెంటనే రద్దు చేయాలని సబితమ్మ గారు డిమాండ్ చేశారు.ఫ్యాక్టరీలో పని చేస్తున్న కార్మికులు సబితమ్మ ముందు వారి సమస్యలను గోడు వెళ్ళబోసుకున్నారు.రూ.5 లక్షల కోట్ల భారీ కుంభకోణానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసిందన్నారు. రేవంత్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం ప్రజల తరపున పోరాడుతామన్నారు.

ఎన్నో ఏండ్ల నుండి ఈ పరిశ్రమలో శ్రమిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నామని,పరిశ్రమలను తరలిస్తే తమ కుటుంబ పోషణ భారమై తమకు మరణమే శరణమని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యమంత్రి నిర్ణయం వల్ల తమ పిల్లల చదువులు ఇక్కడే,వారి ఉద్యోగాలు,ఇక్కడే చిన్న చితక అప్పు చేసి చిన్న నివాసాలు కట్టుకొని జీవనం సాగిస్తున్నామని ఆవేదన చెందారు.ఇప్పుడు ఎక్కడో పరిశ్రమలు తరలిస్తే ఎలా అని మాజీ మంత్రికి చెప్పుకొని వాపోయారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం మేము సైతం పోరాడామని,కొత్త రాష్ట్రం వస్తే తమ బతుకులు మారుతాయేమో అనుకున్న కొన్ని రోజులల్లోనే మాకు నాశనం చేసే ఈ జీఓ తీసుకొని వచ్చి తమ బతుకులు నాశనం చేయడం ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం తగదు అని తీవ్ర కంఠంతో కార్మికుల తెలుపగా సబితమ్మ వారికి తగిన న్యాయం చేస్తామని,మీకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి,రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పి.ధర్మారెడ్డి, పోయిల జీవన్ దాస్,ముక్రమ్ ఖాన్,జయరుద్దీన్, రమేష్ ముదిరాజ్,లక్ష్మీ రాజ్,రావుల జంగయ్య కురుమ,రాము యాదవ్,యూత్ అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్,రాజేష్ యాదవ్,విద్యార్థి విభాగం అధ్యక్షులు మధు చారి,ఎడ్లకాడి సూర్యం,గుమ్మడి కుమార్,మైసిరెడ్డి,కొంపల్లి జగదీష్,జి.రాజు, చికెన్ సునీల్ రాజు,బాలరాజు,ఈశ్వర్,శ్రీకాంత్ రెడ్డి, నయీముద్దీన్,చిరంజీవి,సరిత,అరుణ రెడ్డి, పుష్ప, సుగుణమ్మ, పద్మ, భాగ్యమ్మ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మృతుడు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చెక్కు అందజేస్తున్న యాజమాన్యం

## విధి నిర్వహణలో మరణించిన సెక్యూరిటీ గార్డు

### మృతుడి కుటుంబానికి మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 4(నమస్తే ఉదయం) కాటేదాన్ పరిసరామిక వాడలో కార్మికులకు న్యాయం చేయాలని ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి కోరారు. గురువారం కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో వెంకటేశ్వర కాలనీలో దిలీప్ కుమార్ అనే సెక్యూరిటీ ఏజెన్సీ ద్వారా సత్య దుర్గా కంపెనీ లో సెక్యూరిటీ గార్డుగా శివధాని యాదవ్ వయసు (58) సంవత్సరాలు, స్వస్థలం రోతోస్, దవాయి బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి విధులు నిర్వహిస్తూ కంపెనీలో మరణించడం జరిగింది. కంపెనీలో కార్మికుడు మరణించాడని సమాచారం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి కంపెనీ దగ్గరికి వెళ్లి తోటి కార్మికులతో మాట్లాడి మరణించిన కార్మికులనీకి భార్య ముగ్గురు ఆడపిల్లలు బీహార్ లోని సొంత గ్రామంలో ఉన్నారని తెలుసుకోవడం జరిగింది. కంపెనీ యజమాని ఎం.వి. కొండారెడ్డి తో మాట్లాడి మరణించిన కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని రూ.3లక్షల20 మాట్లాడి డిడి ద్వారా ఇప్పించడం జరిగింది. సెక్యూరిటీ ఏజెన్సీ అయినా దిలీప్ కుమార్ నీవు బీహార్ లోని వారి సొంత గ్రామానికి డెడ్ బాడీని తీసుకుపోయే ఖర్చంత భరించాలని చెప్పడం జరిగింది.కాటేదాన్ లో అనుమతి లేని పరిశ్రమలలో యజమానులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పడం జరిగింది.


మృతుడు దిలీప్ కుమార్ (ఫైల్ ఫోటో)

# దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్,డిసెంబర్ 4 (నమస్తే ఉదయం) దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన పట్టణ వికలాంగుల సాధికారిత కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.దివ్యాంగుల ఆర్థిక సాధికారతను పెంపొందించే లక్ష్యంతో,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వికలాంగుల సంఘాలకు సంబంధించిన బ్యాంక్ లింకేజీ చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు.దివ్యాంగులు తమ జీవనోపాధిని మెరుగుపరుచుకోవడానికి ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వికలాంగుల విజయోత్సవాలను నిర్వహించి,వివిధ రంగాలలో రాణించిన ఆదర్శ వికలాంగులకు సన్మానం చేసి,వారిని గౌరవించారు. ఎమ్మెల్యే దివ్యాంగుల నుంచి నేరుగా వారి సమస్యలు, ఫిర్యాదులు పరిష్కరించాల్సిన సమస్యలు అడిగి తెలుసుకున్నారు.సహాయక పరికరాల పంపిణీ,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం,సాధికారతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని,వారిని సామాజిక జీవనంలో భాగం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీసీ సురేందర్ రెడ్డి,మెప్మా అధికారులు,మున్సిపల్,మండల స్థాయి నాయకులు,వికలాంగుల సంఘాల ప్రతినిధులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


దివ్యాంగులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి

## ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలి ఎంపీ ఈటల రాజేందర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (అల్వాల్ సర్కిల్) డిసెంబర్ 04 ( నమస్తే ఉదయం): అల్వాల్ కిష్టమ్మ ఎంక్లేవ్‌లో భారతీయ జనతా పార్టీ మల్కాజిగిరి అర్బన్ సెక్రటరీ చింతల మాణిక్య రెడ్డి 50వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కంటోన్మెంట్ వైస్ ప్రెసిడెంట్ సదాకేశవ రెడ్డి, నామినేటెడ్ మెంబర్ భానుక మల్లికార్జున్, గిరివర్ధనరెడ్డి, ప్రసన్న, మల్లికా రావ్, నరసింహ, రాజిరెడ్డి, శంకర్ యాదవ్, శ్రీనివాస్ వర్మ, కార్తీక్ గౌడ్, మురళి, సంజయ్, అనిల్ కుమార్ ,ఉదయ్, ప్రకాష్ , వినయ్, శంకర్, సుజాత, మైపాల్ రెడ్డి, శ్రీనివాస్, వంశీ, శ్రీధర్ రెడ్డి , లక్ష్మీనారాయణ రెడ్డి ,భూపాల్ రెడ్డి, అనిల్ తో పాటు పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక వాసులు పాల్గొన్నారు


అల్వాల్ లో బీజేపీ నాయకులు చింతల మాణిక్య రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్

# మచ్చ బొల్లారం డివిజన్‌లో పెండింగులో ఉన్న రోడ్లకు త్వరలోనే పనులు చేపడతా

## కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్


శ్రీ సాయి సూర్య లోటస్ పాండ్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, బొబ్బిలి సురేందర్ రెడ్డి.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (అల్వాల్ సర్కిల్) డిసెంబర్ 4 (నమస్తే ఉదయం): మచ్చ బొల్లారం డివిజన్లో పెండింగ్‌లో ఉన్న రోడ్ల మరమ్మతులకు త్వరలోనే పనులు చేపడతానని స్థానిక కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ అన్నారు. గురువారం డివిజన్ అభివృద్ధిలో భాగంగా అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ శ్రీ సాయి సూర్య లోటస్పాండ్ కాలనీ రాయల్ ఎంక్లేవ్ కాలనీలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు పనులకు కార్పొరేటర్ రాజేంద్రనాథ్ టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్లో ఇంకా చాలా చోట్ల సిసి రోడ్డు వేసేందుకు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో ముందుకు వెళ్తామని కార్పొరేటర్ చెప్పారు. మచ్చ బొల్లారం డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తానని వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, సందీప్ రెడ్డి, శ్రీ సాయి సూర్య లోటస్ పాండ్ కాలనీ అధ్యక్షులు చెప్యాల రాజు గౌడ్, శ్రావణ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాసరావు, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ యాదవ్, సతీష్, శ్రీధర్ రెడ్డి, ప్రదీప్, సత్యనారాయణ, ప్రణయ్ గౌడ్, బూపతి రెడ్డి, సీతారామ్ రెడ్డి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి విక్రయాలు చేస్తున్న వారిని అరెస్ట్ చేసిన పోలీసులు

రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హసన్ నగర్ లో గంజా అమ్ముతున్నట్టుగా పక్క సమాచారం తో ఎస్వోటీ పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. వారి దగ్గర నుండి మూడు సెల్ ఫోన్లతో పాటు ఒక కిలో గంజాని సీస్ చేశారు. షేక్ సల్మాన్ , షేక్ సమీర్, మహమ్మద్ అఖిల్ లను రాజా కిరానా స్టోర్ సమీపంలోని గాంజా అమ్మకాలు జరుపుకున్నట్టుగా ఎస్ఓటి రాజేంద్రనగర్ పోలీసులు గుర్తించారు. పక్క సమాచారం మేరకు ఘటనా స్థలాల్లోని ముగ్గురు నిందితుల దగ్గర నుండి ఒక్క కేజీ 1.080 గ్రాముల గంజా తో పాటు మూడు సెల్ ఫోం కేసు నమోదు చేశారు అత్తాపూర్ పోలీస్ స్టేషన్ నిందితులను అప్పగించారు.



## రాజేంద్రనగర్ ఎస్సీ బాలురు, బాలికల హాస్టల్ ఉన్న ప్రాంతంలో ప్రతి రోజు పరిసరాలను శుభ్రం చేయాలి

బుద్వేల్, డిసెంబరు 4 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలు ఉన్న ప్రాంతంలో పరిసరాలను శుభ్రం చేయాల్సిన రాజేంద్రనగర్ సర్కిల్ పారిశుధ్య విభాగం సిబ్బంది పట్టనట్లు వ్యవహరిస్తున్నారని దళితుల హక్కుల పోరాట సమితి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బండి నర్సింహ్మా అన్నారు. పేద విద్యార్థులు చదువుకునే హాస్టల్ పరిసరాలలో శుభ్రం చేయమని ఎన్ని మార్లు శానిటరీ సూపర్వైజర్, శానిటరీ జవాన్లకు చెప్పినా పట్టిం చుకోవడం లేదని వాపోయారు. అధికారులు స్పందించి ప్రతి రోజు ఎస్సీ బాలురు, బాలికల వసతి గృహాలు ఉన్న ప్రాంతాలు, పేదలు నివసిస్తున్న బస్తీలలో పరిసరాలను శుభ్రం చేయాలని బండి నర్సింహ్మా కోరారు.

## ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలి:లయన్ ఏ వై శ్రీనివాసరెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్) డిసెంబర్ 04 ( నమస్తే ఉదయం ):- అల్వాల్ లోతుకుంటలో మేడ్చల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా విజయ గణపతి దేవాలయం బాటసారులకు అల్పాహారం అందించారు. పౌర్ణమికి లయన్ ఏ వై శ్రీనివాస్ రెడ్డి సహకారంతో అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ బాలసుధన్, శ్రీధర్ రెడ్డి, అజయ్, అరవింద్, సమర్జిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.


అల్వాల్ లోతుకుంట విజయ గణపతి దేవాలయంలో అల్పాహారం పంపిణీ.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733